

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



బుధవారం, 21 జనవరి 2024

## కులాలను కలిపే ఆలోచనా విధానం అనే సిద్ధాంతం కోనసీమలో కార్యరూపంలోకి వచ్చింది





*కులాల మధ్య ఐక్యతకు యువ నాయకులు చేస్తున్న కృషిని అందరం గుర్తించాలి

*జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్

శతఘ్ని న్యూస్: ‘జనసేన పార్టీ ఏడు సిద్ధాంతాల్లో ‘కులాలను కలిపే ఆలోచనా విధానం’ అనేది ఒకటి. ఇది కోనసీమలో కార్యరూపం దాల్చడం సంతోషంగా ఉంది’ అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు స్పష్టం చేశారు. ఈ సిద్ధాంతాన్ని కోనసీమ ప్రజలు, ముఖ్యంగా యువత పరిపూర్ణంగా అర్థం చేసుకొందని తెలిపారు. కులాల మధ్య ఐక్యత తీసుకురావడం అనేది ఒక రోజులో అయ్యే పని కాదు అనీ... ఆ ఐక్యత విలువను ఎప్పటికప్పుడు అందరికీ తెలియచెబుతూ రావాలి అన్నారు. 2018 నుంచి కోనసీమ ప్రాంతానికి వెళ్ళిన సందర్భాల్లో వివిధ సామాజిక వర్గాలతో మాట్లాడటం, ఆయా సామాజిక వర్గాల ప్రతినిధులతో కులాల ఐక్యత సాధించడం గురించి మాట్లాడుతూ వచ్చాను అన్నారు. ఈ రోజు వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు ఒకతాటి మీద ఉండి ప్రజలతో మమేకం కావడం ఒక మార్పును సూచిస్తోంది అని చెప్పారు. కాబట్టే కోనసీమలో కులాల మధ్య గొడవలు సృష్టించాలని వైసీపీ ప్రయత్నించినా సాధ్యం కాలేదు అన్నారు. మంగళవారం రాజమండ్రిలో కోనసీమ ప్రాంతానికి చెందిన నాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో శ్రీ వాసంశెట్టి సుభాష్, శ్రీ గంటి హరీష్, శ్రీ గంధం పల్లంరాజు, శ్రీ చిక్కాల గణేశ్, శ్రీ యర్రంశెట్టి కాశీ, శ్రీ మండెల బాబీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనసీమ అల్లర్లు, తదనంతరం నమోదు చేసిన కేసుల గురించి వివరించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “కులాల మధ్య సఖ్యత ద్వారా సామాజిక అభివృద్ధి సాధ్యం అవుతుంది. కోనసీమలో చోటు చేసుకున్న దురదృష్టకర ఘటనల వెనక ఉన్న కుట్రను ప్రజలు అర్థం చేసుకున్నారు అంటే అందుకు కారణం – అన్ని వర్గాల ప్రజలు ఒక తాటి మీదకు రావడమే. ఈ సఖ్యత తీసుకురావడంలో వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు చేసిన ప్రయత్నాలు, కృషిని అందరం గుర్తించాలి. ముఖ్యంగా యువతరం నాయకులు ముందుకు రావడం శుభ పరిణామం. ఒక వేళ ఈ సఖ్యత లోపించి ఉంటే.. కోనసీమలో వైసీపీ కుట్ర సఫలమై అదో రావణ కాష్టంలా మారేది. వివిధ సామాజిక వర్గాల నాయకులు బాధ్యతగా నిలబడ్డారు కాబట్టే కోనసీమలో చాలా త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. నేను రాజమండ్రిలోనే చెప్పాను కాపులు పెద్దన్న పాత్ర పోషించాలి అని. అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తూ... సోదర భావంతో ముందుకు వెళ్తే కచ్చితంగా అది గొప్ప సంకేతం అవుతుంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా కులాల ఐక్యత ప్రభావం కనిపిస్తుంది” అన్నారు. ఈ సమావేశంలో పిఠాపురం ఇంఛార్జ్ శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గెలుపు మన కూటమిదే... మన ప్రతి అడుగూ వ్యూహాత్మకమే

* చారిత్రకమైన పొత్తు ప్రకటించింది రాజమండ్రిలోనే... ఈ ప్రాంతంలో మన ముద్ర ఉండాలి

* కాపుల ప్రాబల్యం ఉన్న జిల్లాకు వచ్చి రిజర్వేషన్ ఇచ్చేది లేదన్న జగన్... అధికారంలోకి వచ్చాక ఈ.డబ్ల్యూ.ఎస్. రిజర్వేషన్లో ఉన్న 5% కూడా తొలగించారు

* పచ్చటి కోనసీమలో చిచ్చు రేపిన వైసీపీ మళ్ళీ వస్తే గోదావరి జిల్లాల్లో అశాంతి ప్రబలుతుంది

* రాజమండ్రి రూరల్, రాజమండ్రి అర్బన్, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పాటైన కూటమికి కచ్చితంగా విజయం దక్కుతుంది... గెలుపు మనదే అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియలో మనం వేస్తున్న ప్రతి అడుగు వ్యూహాత్మకంగానే ఉంటుందని చెబుతూ మన కూటమి అభ్యర్థులు గెలిచే దిశగా క్షేత్ర స్థాయి వరకూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఓట్లు సక్రమంగా బదిలీ అయ్యేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం మధ్యాహ్నం రాజమండ్రిలోని పార్టీ ప్రాంతీయ కార్యాలయంలో రాజమండ్రి రూరల్, రాజమండ్రి అర్బన్, రాజానగరం, అనపర్తి నియోజకవర్గాల ముఖ్య నాయకులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు సమావేశం అయ్యారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలను తెలియచేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “జనసేన పార్టీ గత అయిదేళ్ళ రాజకీయ ప్రయాణం ఎలా సాగిందో అందరూ చూశారు. కార్యకర్తలు, వీర మహిళలు, నాయకులు ఇంత స్థిరంగా నిలబడటానికి... పోరాడే ధైర్యం మనలో ఉండటానికి జనసేనకు ఉన్న సైద్ధాంతిక బలమే కారణం. పార్టీకి త్వరలో 11వ ఆవిర్భావ దినోత్సవం రాబోతుంది. ప్రజా జీవితంలోకి వచ్చిన నాయకుడిగా నాకు 15ఏళ్ల అనుభవం ఉంది. ఈ ప్రయాణంలో ఎన్ని ఆటుపోట్లు వచ్చినా నేను వెనకడుగు వేయలేదు. కేవలం ఒక ఎన్నిక కోసం వచ్చిన పార్టీ కాదు... అపజయం ఎదురైనా బలంగా నిలబడి ప్రజల కోసం నిలిచాం. ఇది ఒక పరీక్ష లాంటిది. ఇందులో మనం గెలిచాం. అబ్రహం లింకన్ ఓ సందర్భంలో చెప్పారు... ‘ఒక చెట్టు కొట్టడానికి ఆరు గంటల సమయం ఇస్తే అయిదున్నర గంటలు గొడ్డలి పదును పెట్టడానికే వెచ్చిస్తాను’ అన్నారు. మనం కూడా గత నాలుగున్నరేళ్లపాటు– వ్యూహాలను, మన నాయకులను, క్యాడర్ ను పదును పెట్టుకున్నాం. ఇక యుద్ధానికి సర్వంసిద్ధం అయ్యాము. మనం ఏమిటో చూపిద్దాము. ఇక మనకు ఉన్నది 50 రోజుల సమయం మాత్రమే.

* పార్టీ కోసం నిలిచిన ప్రతి ఒక్కరికీ గౌరవం దక్కుతుంది

పొత్తులో భాగంగా మనకు దక్కే స్థానాల్లో మన భాగస్వామ్య పక్షం వైపు నుంచి కూడా ఓట్లు పక్కాగా దక్కించుకోవడం, మన భాగస్వామి పోటీ చేసిన చోట మన ఓటు బదిలీ అయ్యేలా చూసుకోవడం కీలకం. ఈ ప్రక్రియలో మనకు ఈ ఎన్నికల్లో స్థానాలు దక్కడమే కాదు... తదుపరి దశల్లో అంటే స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో, సహకార సంఘాల్లో మనకు మూడో వంతు స్థానాలు దక్కుతాయి. పార్టీ కోసం చిత్తశుద్ధితో నిలిచిన ప్రతి ఒక్కరికీ గౌరవం ఇవ్వడం బాధ్యతగా తీసుకుంటాము. తెలుగుదేశం పార్టీతో పొత్తు అనేది ఇప్పుడు రాష్ట్రానికి చాలా అవసరం. అటువంటి చారిత్రకమైన పొత్తును ప్రకటించింది రాజమండ్రిలోనే. ఈ ప్రాంతంలో మన పార్టీ ముద్ర కచ్చితంగా ఉండాలి. పార్టీలో అందరి భావనా అదే. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో మన పార్టీకి మంచి సంఖ్యలో ఓట్లు లభించాయి. ఈ స్థానం నుంచి మనం పోటీ చేస్తాం. అక్కడ నుంచి తెలుగుదేశం వరుసగా గెలిచింది అని చెబుతున్నారు. ఆ పార్టీ నాయకులతో మాట్లాడదాం. శ్రీ కందుల దుర్గేష్ ను వదులుకోం.

* ఎలక్షనీరింగ్ చేయడం చాలా కీలకం

జనసేన ఒంటరిగా పోటీ చేయవచ్చు కదా... ఎక్కువ స్థానాలు డిమాండ్ చేసి తీసుకోవాలి అని సూచనలు సలహాలు లేఖలు వస్తున్నాయి. ఒంటరిగా పోటీ చేస్తే మనం 40 స్థానాల్లో గెలుస్తాం. ఆ బలం ఉంది. మనం పోటీ చేసి గెల్చేందుకు ఎలక్షనీరింగ్ చాలా కీలకం. మనకు రావాల్సిన ప్రతి ఓటునీ పోలింగ్ బూత్ వరకూ తీసుకువెళ్ళి.. మన గుర్తు మీద పడేలా చేయాలి. పూర్తి సమర్థతతో ఎలక్షనీరింగ్ చేసే అభ్యర్థులు కూడా ఉండాలి. మనం ఎక్కువ సంఖ్యలో స్థానాలు డిమాండ్ చేసి తీసుకొని.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోతే వైసీపీకి లబ్ధి కలుగుతుంది... ఆ పార్టీ మరోమారు వస్తే రాష్ట్రం అస్తవ్యస్తం అవుతుంది. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పొత్తు నిర్ణయం తీసుకున్నాం... అందుకు క్రమంలోనే సీట్లు సర్దుబాటు ఉంటుంది.

* ప్రజలకు వైసీపీ అరాచకాలు అన్నీ వివరించాలి

గత ఎన్నికల ముందు జగన్ ఈ జిల్లాలో పాదయాత్ర చేశారు. కాపుల ప్రాబల్యం ఉన్న ఈ జిల్లాలోనే – కాపులకు రిజర్వేషన్ ఇచ్చేది లేదు అని చెప్పారు. అధికారంలోకి వచ్చాక ఈ.డబ్ల్యూ.ఎస్. కోటాలో కాపులకు ఉన్న 5% రిజర్వేషన్ కూడా తొలగించారు. దీనివల్ల కాపులు విద్యాపరంగా, ఇతర అవకాశాలపరంగా వెనకబడే పరిస్థితి వచ్చింది. ఈ విషయాలను తెలియచెప్పాలి. అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుతో ఉన్న పథకాలు రద్దు చేశారు. ఆ మహనీయుడు పేరుతో ఉన్న పథకాలకు తన పేరు పెట్టుకున్నారు. ప్రశాంతంగా ఉండే గోదావరి జిల్లాలకు మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, సాయిరెడ్డి వచ్చి ఆధిపత్యం చెలాయిస్తూ చిచ్చులు రేపుతున్నారు. అదే వాళ్ళ జిల్లాలకు ఇక్కడి నుంచి వెళ్ళి ఆధిపత్యం చూపిస్తే ఊరుకొంటారా? పచ్చని కోనసీమలో కుంపటి రగిలించి చిచ్చుపెట్టారు. అంబేద్కర్ గారి పేరు జిల్లాకు పెడతామంటే అభ్యంతరం ఏముంటుంది? అక్కడ గొడవలుపెట్టారు. కాపులతోపాటు సెట్టిబలిజలు, దేవాంగులు, మత్స్యకారులు... ఇలా పలు సామాజికవర్గాల యువకులపై కేసులుపెట్టారు. వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే గోదావరి జిల్లాల్లో మరిన్ని గొడవలు రేపి అశాంతి సృష్టిస్తారు. వైసీపీ ఇప్పటి వరకూ చేసిన చేస్తున్న అరాచకాలను, అప్రజాస్వామిక పాలన విధానాలను ప్రజలకు వివరించాలి.

* రాష్ట్రంలో సుస్థిరత కోరుకొంటున్నారు

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో పరిస్థితులను నిశితంగా పరిశీలించింది. అదే విధంగా పారిశ్రామికవేత్తలు సైతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సుస్థిరమైన పాలన వస్తేనే ప్రజలు సమగ్రంగా అభివృద్ధి చెందుతారని భావిస్తున్నారు. ఇక్కడి యువతకు సరైన ఉపాధి కూడా లభించడం లేదు. అందుకే ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారు. వారికి ఉద్యోగావకాశాలు కల్పించే పరిశ్రమలు, ఐటీ సంస్థల్లాంటివి వైసీపీ పాలన వల్ల, ఆ నాయకుల ధోరణి వల్ల రాలేదు. ఈ వాస్తవాలను కూడా ప్రజల ముందు ఉంచుదాం. ఇక మనకు ఉన్న ఈ కొద్ది వారాల సమయాన్నీ మనం సద్వినియోగం చేసుకుందాం. రాబోతున్నది మన కూటమి ప్రభుత్వమే” అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు శ్రీ కందుల దుర్గేష్, నియోజకవర్గాల ఇంచార్జులు శ్రీ అత్తి సత్యనారాయణ, శ్రీ బత్తుల బలరామకృష్ణ, శ్రీ మర్రెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి నగర అధ్యక్షులు శ్రీ వై.శ్రీనివాస్, అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి శ్రీ పి.హరిప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు శ్రీమతి గంటా స్వరూప, శ్రీమతి ప్రియా సౌజన్య, శ్రీ రత్నం అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 21 జనవరి 2024




# జనసేన జెండా మోసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

★ ఉమ్మడి విజయనగరం జిల్లా సమావేశంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.నాగబాబు



శతఘ్ని న్యూస్: జెండా మోసి పార్టీ బలోపేతం కోసం పని చేసిన ప్రతీ కార్యకర్తకు జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో గుర్తింపు ఉంటుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. నాగబాబు గారు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా మంగళవారం ఉమ్మడి విజయనగరం జిల్లా ముఖ్య నాయకులు, కార్యవర్గ సభ్యులతో జరిగిన సమావేశంలో శ్రీ నాగబాబు గారు మాట్లాడారు. విజయనగరం జిల్లాను తమ ఆధిపత్య రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్న వైసీపీ నాయకులకు విశ్రాంతినిచ్చి జిల్లాను అభివృద్ధి బాటలో నడిపేందుకు జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. జన సైనికులు, వీర మహిళలు బాధ్యతగా గెలుపు కోసం పని చెయ్యాలని సూచించారు. ఆధిపత్యం, అజమాయిషీ కోసం కాకుండా బాధ్యతగా వ్యవహరించిన వారికే అవకాశాలు ఉంటాయని, అలాంటి వారికే జనసేనలో నాయకులుగా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు. వాస్తవానికి ఉత్తరాంధ్ర వెనకబడిన ప్రాంతం కాదని వైసీపీ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవస్థలను వాడుకొని ప్రజలను వెనక్కు నెట్టేస్తున్నారు అని స్పష్టం చేశారు. ప్రభుత్వ సొమ్మును అందినంత వరకు దోచుకుంటూ, ప్రజలను బానిసలుగా తయారు చేసి మేము ఇంతకన్నా ఎదగలేము అనే భావన ప్రజల్లో తీసుకు వచ్చారని, ఇంకా ఎంత గొప్పగా ఎదగవచ్చనేది జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం చేసి చూపిస్తుందని అన్నారు. అన్ని మండలాల, గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యకర్తలంతా పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో, నియోజకవర్గం బాధ్యులతో సమన్వయంతో పని చేయాలని సూచించారు.



★ ఆరు కోట్ల మంది ఆంధ్రుల బాధ్యత తీసుకున్న నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్

ఒక గ్రామం, ఒక మండలం, ఒక ప్రాంతం కోసం నిలబడి పని చేయడమే కష్టం అనుకుంటున్న తరుణంలో ఆరు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల బాధ్యత తీసుకున్న నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అని నాగబాబు గారు స్పష్టం చేశారు. ఎన్ని ఒత్తిళ్లకు గురి చేసినా ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పోరాడుతున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు సుభాష్ చంద్రబోస్, భగత సింగ్ లాంటి మహానుభావుల పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకున్నారు అన్నారు. మరో 20 ఏళ్ల రాష్ట్ర రాజకీయ వ్యవస్థలో పవన్ కళ్యాణ్ గారి లాంటి నాయకులు ఊహకు కూడా అందరని అన్నారు. జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ముఖ్య ప్రతినిధి శ్రీ సుందరపు వెంకట సతీష్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు, విజయనగరం జిల్లాలోని చీపురుపల్లి, గజపతి నగరం, నెల్లిమర్ల, విజయనగరం, ఎస్.కోట, బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, కురుపాం నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించేందుకు వైసీపీ దాడులు

★ నిన్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్.. నేడు ఈనాడు కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

శతఘ్ని న్యూస్: వైసీపీ సర్కార్ వైఫల్యాలు, అవినీతి, ఆ పార్టీ నేతల అక్రమాలను బయటకు తీసుకువస్తున్నారనే అక్కసుతో పాత్రికేయుల మీదా, మీడియా కార్యాలయాలపైన దాడులు చేయడం అప్రజాస్వామికమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో విమర్శించారు. కర్నూలు నగరంలోని ఈనాడు ప్రాంతీయ కార్యాలయంపై వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు దాడికి తెగబడటం గర్హనీయం. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తున్నారు. రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై విచక్షణారహితంగా వైసీపీ మూకలు చేసిన దాడి ఆ పార్టీవాళ్ల హింసా ప్రవృత్తిని వెల్లడించింది. ఇప్పుడు ఈనాడుపై అదే పంథా చూపించారు. ప్రజాస్వామ్యవాదులు ఈ హింసను ఖండించాలి అని జనసేనాని కోరారు.

## ఏపీ నీడ్స్ పవన్ కళ్యాణ్ – జనసేన విజయ యాత్ర 63వ రోజు



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం: 63వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారంలో భాగంగా మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో ప్రచారం నిర్వహించి రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది.


రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ గారిని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటా గారిని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తు కి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పు కోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. డ్రైనేజ్ కాలువలు పరిశుభ్రం చెయ్యడం లేదని, స్ట్రీట్ లైట్లు వేయలేదని, అధిక ధరలతో చిన్న కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తోట గణేష్, ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ప్రమోద్, కవిత, రాజ్య లక్ష్మి, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పేట చంద్ర శేఖర్, నాయకులు నక్కా ప్రసాద్, లక్ష్మి, రాజేష్, గురవయ్య, సురేష్ గరిక, తోట సురేష్, శారద, ఉదయ్, మల్లిగుంట చిన్న మునాయ్య జనసైనికులు దినేష్, బబ్లూ, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ నిద్ధాళమ్మ తల్లి లక్ష దీపాల ఉత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పాలకొండ, జి.సిగడం మండలం, నిద్ధం గ్రామ సర్పంచ్ మీసాల రవి ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ నిద్దాళమ్మ తల్లి లక్ష దీపాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పోగిరి సురేష్ బాబు, జనసేన పార్టీ కార్యనిర్వాహణ ఉత్తరాంధ్ర కో-కన్వీనర్, పాలకొండ నియోజకవర్గ నాయకులు గర్భాన సత్తిబాబు పాల్గొన్నారు.





SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 21 జనవరి 2024




## ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి పదంగా తీర్చిదిద్దాలంటే ప్రజలు జనసేన, టిడిపికి ఓటు వేయాలి

శతఘ్ని న్యూస్: విజయవాడ: జనసేన పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ ఆధ్వర్యంలో 42వ డివిజన్ లో పర్యటించిన పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ మరియు 42వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ.. అప్పుల ఆంధ్ర ప్రదేశ్ నుంచి అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలంటే ప్రజలు తప్పకుండా జనసేన, టిడిపికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అధికార పార్టీ అత్యుత్సాహంతో ఆంధ్ర జ్యోతి రిపోర్టర్ శ్రీకృష్ణ మీద దాడి చేయడం వ్యక్తిగత దాడి కాదు మీడియా అనే వ్యవస్థ పైన దాడి అన్నారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే మీడియా పై దాడులు చేయరనీ అన్నారు. తిరుపతి అనూష మాట్లాడుతూ.. స్థానిక కార్పొరేటర్ సమస్య అని ప్రజలు వెళ్తే ఉచిత సలహాలు ఇస్తునరంట, కార్పొరేటర్ తెలివితేటలన్నీ దోచుకోవడం, దాచుకోవడం మీదే ఉన్నాయి. ప్రజలకు సహాయం చేయడంపై ఏమాత్రం శ్రద్ధ లేదని అన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో పోతిన మహేష్ గారిని జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా గెలిపించుకుని పవన్ కళ్యాణ్ గారికి గిఫ్ట్ గా ఇస్తామని మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి ఆయాజ్, తులసి మురళి, ఆదిత్య రెడ్డి, రెడ్డిపల్లి శ్యామ్, మహేశ్వరి, అల్లా బక్షు, వెంకట్రావు, కానాల వినోద్ కుమార్, మరియు జనసేన నాయకులు వెన్న శివశంకర్, కొరగంజి రమణ, బొమ్మ రాంబాబు, శనివారపు శివ, పైలా పవన్, బొట్టా సాయి, సుఖాసి భాను ప్రకాష్, బందిచోడే శ్రీనివాస్, మంతా రాజేష్, పులి చెరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## పెదచెర్లోపల్లి మండలంలో పర్యటించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: కనిగిరి, జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మరియు కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి నాగరాజు ఆదేశాల మేరకు జనసేన పార్టీ ఎన్నికల సెంట్రల్ ఆంధ్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ సారథ్యంలో పెద్ద చెర్లోపల్లి మండలం అధ్యక్షుడు బండారి రాజు సూచనల మేరకు పెదచెర్లోపల్లి మండలం పరిధిలోని వరిమడుగు గ్రామాలలో పర్యటించి జనసేన కార్యకర్తలని కలసి పార్టీ బలోపేతం గురించి చర్చించి తగుసూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజు, నజీర్, నాగయ్య, మాల్యాద్రి, శివ, దాసర అయ్యప్ప, టిడిపి యూత్ నాయకుడు మాదాసు బ్రహ్మయ్య మరియు జనసేన కార్యకర్తలు జనసైనికులు పాల్గొన్నారు.

## పోలవరంని కేంద్రంగా, జిల్లాగా ఏర్పాటు చెయ్యాలి



శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం: పోలవరం గ్రామంలో జరిగిన జెఏసీ అఖిలపక్షంగా ఏర్పాటు చేసిన పోలవరంను జిల్లాగా ఏర్పాటు చెయ్యాలి అనే కార్యక్రమానికి చిర్రి బాలరాజు విచ్చేసారు. ఈ సందర్భంగా అయన ప్రసంగిస్తూ పోలవరంని కేంద్రంగా, జిల్లాగా ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేసారు. ఇటు రంపచోడవరంకి 65 కిలోమీటర్లు అటు జీలుగుమిల్లికి 70 కిలోమీటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. రంపచోడవరంలో 11 మండలాలు పోలవరంలో 7 మండలాలు ఇది మొత్తం 18 మండలాల ఆకాంక్ష అని అయన తెలిపారు. ఏలూరు తర్వాత అత్యున్నత కేంద్రంగా పోలవరం ఉందని చెప్పారు. జిల్లాల వికేంద్రీకరణ వల్ల వచ్చే నష్టాలకంటే లాభాలే ఎక్కువ. మొదటగా మనం ఈ విషయాన్ని రాజకీయ కోణంగా కాకుండా పూర్తి శాస్త్రీయ కోణంతో చూడాలని ఆకాంక్షించారు. పాలన పరంగా అధికారులకు వెసులుబాటు. జిల్లా ప్రజలకు వారి సమస్యలు చెప్పుకునేందుకు వారి జిల్లా కేంద్ర కార్యాలయం దగ్గరలో ఉంటుంది. చిన్న జిల్లాల వలన అధికారులు వేరు వేరు గ్రామాలు, పట్టణాలపై శ్రద్ధ పెట్టచ్చు. మరియు వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకొని పరీక్షించవచ్చు. జిల్లా కేంద్రాల అభివృద్ధి. దీనికి జనసేన పూర్తిగా మద్దతిస్తుందని అయన తెలిపారు.

## గాజు గ్లాస్ తో చాయ్ – చాయ్ తో చర్చ కార్యక్రమంలో తంబళ్ళపల్లి రమాదేవి





శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం: నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం హెడ్ క్వార్టర్స్ లో గాజు గ్లాస్ తో చాయ్ – చాయ్ తో చర్చ కార్యక్రమంలో పాల్గొన్న నందిగామ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. చందర్లపాడు మండలంలోని భవన నిర్మాణ కార్మికులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి జనసేన పార్టీ సింబల్ అయినటువంటి గాజు గ్లాసుతో ఛాయ్ ఇచ్చి వారి యొక్క కష్టాలను సాధక బాధలను వారితో పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వారి కష్టాలను వింటుంటే నా గుండె కలిచి వేసిందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటినుండి సిమెంట్ రేట్లు పెంచి, ఇసుక పాలసీలను తెచ్చి భవన నిర్మాణ కార్మికుల జీవితాలను అగమ్య గోచరంగా మార్చేశారు. ఇక్కడ వీరికి పనులు లేక పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారు. కనీసం సంక్షేమ పథకాలు కూడా వీరికి అందడం లేదు. ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ కార్మికులకు ఎటువంటి భీమ కూడా కల్పించలేని ఈ ప్రభుత్వంకి ప్రజలు బుద్ధి చెప్పనున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్డీలు సుధాకర్, కుదుపుగంటి రాము, జనసేన నాయకులు జనసైనికులు, వీర మహిళలు, టిడిపి నాయకులు, టిడిపి కార్యకర్తలు, భవననిర్మాణ కార్మిక సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా స్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందాం





శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: రాప్తాడు లో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నిర్వహించిన సిద్ధం అనే సభలో వైసీపి కార్యకర్తలు, నాయకులు ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై చేసిన దాడికి వ్యతిరేకంగా ఏ.పి. యు.డబల్ యు.జె కళ్యాణదుర్గం శాఖ ఆధ్వర్యంలో మీడియా ప్రతినిధులు, న్యూస్ రిపోర్టర్లు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన నాయకులు మీడియా వారిపై జరిగిన ఈ దాడిని పూర్తిగా ఖండిస్తూ, ఈ నిరసన కార్యక్రమానికి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. తర్వాత ఈ కార్యక్రమంలో భాగంగా మీడియా ప్రతినిధులతో కలిసి జనసేన నాయకులు డివిజన్ ఆర్టీవో మరియు పట్టణ సీఐ గారికి మెమోరాండం ఇచ్చారు. భవిష్యత్తులో మీడియా వారిపై ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం అయితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శులు నరసయ్య, జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ మరియు (జె ఎస్పీ–టీడీపీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్) బాల్యం రాజేష్, కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన వీరమహిళ షేక్ తార, కళ్యాణదుర్గం జనసేన పట్టణ ఉపాధ్యక్షులు వంశీ, కళ్యాణదుర్గం రూరల్ జనసేన మండల అధ్యక్షులు జాకీర్, శెట్టూరు జనసేన మండల అధ్యక్షులు కాంత్ రాజు, కళ్యాణదుర్గం జనసేన పట్టణ నాయకులు కార్తీక్, అనిల్, రహుల్ల జనసైనికులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 21 జనవరి 2024




## నా సేన కోసం నా వంతుకు ధర్మవరం నియోజకవర్గం నుండి 3 లక్షల 6 వేలు




శతఘ్ని న్యూస్: ధర్మవరం టౌన్, ధర్మవరం రూరల్, బత్తలపల్లి మండలాలకు సంబంధించిన బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా "నా సేన కోసం నా వంతు" లో భాగంగా ప్రజలకు అండగా ఉండే జనసేన పార్టీ కోసం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసుదన్ రెడ్డి 1 లక్ష రూపాయలను మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు 2 లక్షల 6 వేల రూపాయలను మొత్తం 3 లక్షల 6 వేల రూపాయలను జనసేన పార్టీకి విరాళం అందించడం జరిగింది. విరాళం అందజేసిన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా మధుసూదన రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నా సేన కోసం నా వంతు క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల్లోకి తీసుకెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరడం జరిగింది.











## చొల్లంగి గ్రామ ప్రజల రిలే నిరాహారదీక్షకు పితాని మద్దతు

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామంలో ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించిన సుమారు 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాల కోసం కాకినాడ రూరల్ వారికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ చొల్లంగి గ్రామ ప్రజలు తలపెట్టిన రిలే నిరాహారదీక్ష 21 వ రోజుకు చేరుకుంది. రాష్ట్ర జనసేనపార్టీ పిఏసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ మరియొకసారి వారికి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), అత్తిలి బాబురావు, కనకాల పెదబాబు, వెలుగుబంట్ల సూరిబాబు, కొప్పిశెట్టి గణేష్, పితాని రాజు, టేకుమూడి త్రిమూర్తులు, గ్రామ పెద్దలు మొదలగువారు పాల్గొన్నారు.




## ఓటరు లిస్టులో అవకతవకలపై జనసేన వినతి



శతఘ్ని న్యూస్: కాకినాడ గ్రామీణ ప్రాంతాల్లో ఓటరు లిస్టులో అనేక అవకతవకలు ఉన్నాయని, చనిపోయిన వ్యక్తుల పేర్లు, డబల్ ఎంట్రీలు, ట్రిబుల్ ఎంట్రీలు, ఫొటోస్ లేనివి, తొలగించకుండా ఓటరు లిస్టులో పొందుపరిచారని, ఈ అవకతవకలన్నీ ఎలక్ట్రోల్ రెజస్టర్ ఆఫీసర్, కాకినాడ ఆర్డీవో దృష్టికి తీసుకువచ్చినట్లు కాకినాడ రూరల్ జనసేన నాయకులు పంతం సందీప్ తెలిపారు. బుధవారం కాకినాడ ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సురేష్ కి జనసేన పార్టీ కాకినాడ రూరల్ మండల అధ్యక్షులు కరెడ్ల గోవిందరాజులు, కరప మండల అధ్యక్షులు బండారు మురళితో కలిసి జనసేన యువనాయకులు పంతం సందీప్ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా పంతం సందీప్, కరెడ్ల గోవిందరాజులు, బండారు మురళి మీడియాతో మాట్లాడుతూ ఓటరు లిస్టులో అక్రమాలపై జనసేన పార్టీ అధినేత పవన్కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ సూచనల మేరకు ఎలక్ట్రోల్ రెజస్టర్ ఆఫీసర్, ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ కి వినతిపత్రం అందించడం జరిగిందని. వీటిపై వెంటనే బూత్ లెవెల్ అధికారులను నియమించి విచారణ చేయించాలని, ఎటువంటి తప్పులు జరగకుండా చూడాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాటికాయల వీరబాబు, జిల్లా నాయకులు సోదే ముసలయ్య, పాలేపు ఈశ్వర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కుంబిడి పంచాయతీ పరిధిలో జనసేన పార్టీ విస్తృత ప్రచారం

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండలం పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త, గిరిజన నేత ఎక్స్ జడ్పిటిసి నిమ్మల నిబ్రమ్ ఆదేశాలు మేరకు కుమ్మిడి పంచాయతీ గ్రామంలో జనసేన గిరిసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామంలో వెలిసిననటువంటి శివాలయంని దర్శించుకుని గ్రామ పర్యటన చేస్తూ స్థానిక ప్రజలుకి జనసేన పార్టీ పైన అవగహన కలిపించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జనసేన పార్టీ నాయకుడు బి.పి.నాయుడు మాట్లాడుతూ మన నియోజకవర్గంకి ఒక బలమైన గిరిజన నేత ఎక్స్ జడ్పిటిసి నిమ్మల నిబ్రమ్ ని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు కనుక ప్రతి ఒక్కరు జనసేన పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయ్యాలి అని కోరుకుంటున్నాను అని అన్నారు. వీరఘట్టం మండలం క్రియాశీలక సభ్యత్వ వాలంటీర్ మత్స పుండరికం మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం పెట్టి ప్రతి ఒక్కరికి అండగా ఉంటున్న విషయం ప్రజలకి తెలియజేయాలని అన్నారు. జనసేన జానీ మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం అడ్డా దారులు తొక్కుతూ ఎక్కడ ప్రజలు కి రక్షణ లేకుండా చేస్తూ బిసి, ఎస్సి, ఎస్టి కార్పొరేషన్ నిధులు లేకుండా సామాన్య జీవితాలుతో చెలగాటం ఆడుతున్నా ఈ వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పొత్తు ధర్మంలో భాగంగా ఉమ్మడి అభ్యర్థి (జనసేన-తెలుగుదేశం) లను గెలిపించాలని కోరారు. నందివాడ. పండు మాట్లాడుతూ ఇప్పుడు జగన్ ప్రభుత్వాన్ని చూసి విద్యార్థుల జీవితం నాశనం అయిపోయింది అని, ఎక్కడా ఎలాంటి జాబ్ కేలండర్ లేక విద్యార్థులు నిరుద్యోగులు అయిపోయారని తన ఆవేదన వ్యం చేసారు. కుమ్మిడి జనసేన నాయుకులు ప్రజలు యువత స్థానిక టీడీపీ ప్రెసిడెంట్ బిడ్డిక గౌరునాయుడు మాట్లాడుతూ జగన్ పధకాలు పేరు పెట్టి ప్రజలు సొమ్ముని తినే తిమింగళం లాంటివాడు అని కచ్చితంగా ఈ సారి మేము జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థికే ఓటు వేస్తాం మహిళలు చెప్పడం ప్రజల్లులో జగన్ రెడ్డి పైన వ్యతిరేకత పవన్ కళ్యాణ్, చంద్రబాబు పైన నమ్మకం ఏ స్థాయికి వెళ్ళింది అరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండలం జనసేన టీమ్ టౌన్ సిర్లపు అచ్యుత్ టీమ్ స్థానిక ప్రజలు మహిళలు యువత పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 21 జనవరి 2024











శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 21 జనవరి 2024




# సమరభేరి ర్యాలీని ప్రారంభించిన గంగారపు రామదాస్ చౌదరి





శతఘ్ని న్యూస్: మదనపల్లె జిల్లా సాధన కోసం సమరభేరి ర్యాలీని అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణంలో ఎస్టేట్ నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం మదనపల్లి తంబాలపల్లి, పుంగనూరు, పీలేరు ప్రజలు ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి మదనపల్లిని జిల్లాగా ప్రకటించకుండా రాయచోటిని జిల్లాగా చేసిందని మదనపల్లికి తీరని అన్యాయం చేసారని వచ్చే ఎన్నికల్లో జనసేన-టీడీపీ పార్టీ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మదనపల్లెను జిల్లాగా ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, జిల్లా జాయింట్ సెక్రటరీ సనా ఉల్లా, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర, పట్టణ ప్రధాన కార్యదర్శి గండికోట లోకేష్, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, లవన్న, తాళ్ల గిరి, మేకలచెర్వు అర్జున, యువ నాయకులు షేక్ ఫాజిల్, నాగరాజు, రూరల్ ప్రధాన కార్యదర్శి పవన్ శంకర, రూరల్ సెక్రటరీ జనార్ధన్, నరేష్, జెస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మోసమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు

శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా మంగళవారం 32వ రోజు అనంతపురం అర్బన్ నియోజక వర్గంలోని స్థానిక 5వ డివిజన్ శ్రీనివాస నగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన టీడీపీలకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి మోసపు అపద్ధపు మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని ఇది 2019 కాలం కాదని ప్రజలందరూ గ్రహించి జగన్ కు బుద్ధి చెప్పి జనసేన టీడీపీ పార్టీలకు ఓటు వేయడానికి సంసిద్ధులై ఉన్నారని. జనసేన టీడీపీ పార్టీల ఉమ్మడి మేనిఫెస్టో ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు నడిపే విధంగా ఉందని, ఈ విషయాలన్నీ ప్రజలకు వివరంగా వివరిస్తున్నామని ప్రజలంతా సానుకూలంగా స్పందిస్తారని అన్నారు. వచ్చేది సుపరిపాలన అందించేది ఉమ్మడి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## మీడియాపై దాడి చేయడం వైసీపీ రౌడీ మూకల దుర్మార్గం: గురాన అయ్యలు

శతఘ్ని న్యూస్: విజయనగరం, వైఎస్సార్సీపీ నేతల అరాచకాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. వారికి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో జర్నలిస్టులను కూడా వదలటం లేదు. అనంతపురం జిల్లాలోని రాప్తాడు నియోజకవర్గం సిద్ధం సభలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైఎస్సార్సీపీ కార్యకర్తల దాడికి తెగబడ్డారు. అలాగే ఈ రోజు కర్నూల్ ఈనాడు కార్యాలయంపై దాడి చేశారు. ఇలా తమకు అడ్డొచ్చిన వారందరిపై ఉక్కుపాదం మోపుతూ వైఎస్సార్సీపీ అరాచకాలకు అడ్డే లేదన్నట్లుగా పేట్రేగిపోతున్నారు. మీడియాపైనే దారుణాలకు దిగుతుంటే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉంటుంది. జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము. దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజలు అన్ని గమనించి రానున్న ఎన్నికల్లో వైకాపా నాయకులకు బుద్ధి చెప్పాలి. జనసేన-టీడీపీ అభ్యర్థులను గెలిపించి ప్రజా పాలన రావడానికి సహకరించాలని విజయనగరం జనసేన నాయకులు గురాన అయ్యలు పిలుపునిచ్చారు.



## కంటైనర్ టెర్మినల్ ను తరిమేసి పదివేల మంది ఉద్యోగులను రోడ్డున పడేశారు



శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలం నారికెళ్లపల్లి గ్రామం నందు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ ఆసియా ఖండంలోని రెండవ స్థానంలో కృష్ణపట్నం పోర్టు ఉంది. ఈ పోర్టుని అధికార వైసిపి పార్టీ అప్పనంగా అమ్మేసే దానికి తరిమేసే దానికి పూర్తిస్థాయిలో సన్నాహాలు జరుగుతున్నాయి. అదే విధంగా కంటైన టెర్మినల్ ని పూర్తిస్థాయిలో తరలించేసి పదివేల కుటుంబాలు రోడ్డున పడేదానికి కారకులు వైసిపి నాయకులు. కాబట్టి సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం కూడా రేపు జరగబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం కలిసి ఉమ్మడి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకుంటే దేశ చరిత్రలోనే రెండో స్థానంలో ఉన్నటువంటి కృష్ణపట్నం పోర్టుని కాపాడుకుందాము. ఈ కృష్ణపట్నం పోర్టు వల్ల అనేక కంపెనీలు వచ్చి అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కలిగి నిరుద్యోగ వ్యవస్థ నుంచి ఉద్యోగ అవకాశాలు కల్పించుకుని మన కుటుంబాలు అన్ని కూడా బాగుంటాయి మన సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది. అదేవిధంగా ఏదైతే మన కృష్ణపట్నం పోర్టుకు భూములు ఇచ్చిన రైతులు వాళ్ళందరికీ కూడా వాళ్ళ కుటుంబాలకి వాళ్ళ కుటుంబంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క బిడ్డకి ఉద్యోగ అవకాశం కలిగితే ఆ కళ్ళముందే వాళ్ళ బిడ్డలు ఉద్యోగాలు చేసుకుంటూ వాళ్ళ కుటుంబాలను పోషించుకుంటూ తల్లిదండ్రులను చూసుకుంటూ ఎంతో ఆనందంగా ఉంటారు. కాబట్టి సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ కూడా చేతులు జోడించి నమస్కరించి జనసేన పార్టీ నుంచి ఒకటే కోరుతున్నాను. రేపు రాబోయేది ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలందరూ కూడా ఆశీర్వదించి సర్వేపల్లి నియోజకవర్గంలో ఘన విజయాన్ని సాధిస్తే ఈ అవినీతి పరిపాలన నుంచి మన నియోజకవర్గానికి కూడా కాపాడుకున్న వాళ్ళమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, స్థానికులు బాలు, మస్తాన్, గిరి, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి, సాత్విక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరిపై దాడి అమానుషం




శతఘ్ని న్యూస్: ఉరవకొండ: ఆదివారం రాప్తాడులో అధికార వై.సీ.పి. పార్టీ ఏర్పాటు చేసిన సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి విలేఖరి శ్రీ కృష్ణపై వై సీ పీ అల్లరి మూకలు చేసిన దాడిని ఖండిస్తూ దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని మండల జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో వినతి పత్రాన్ని ఏ.ఎస్సై దేవదాసుకు మండల జనసేన పార్టీ అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, తిప్పేస్వామి అందజేశారు. అనంతరం జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్ మాట్లాడుతూ జర్నలిస్టులపై అధికార పార్టీ చేస్తున్న దాడులు చాలా హేయమైన చర్య అని మొన్న ఉరవకొండ, నేడు రాప్తాడులో కూడా ఇలాగే జర్నలిస్టులపై, అధికార పార్టీ అల్లరి మూకలు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఇలా భౌతికదాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 21 జనవరి 2024




## రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు



శతఘ్ని న్యూస్: ఏలూరు: జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ఏలూరులో రెడ్డి అప్పల నాయుడు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి ఏలూరుకు చెందిన ప్రముఖులు మంగళవారం రెడ్డి అప్పల నాయుడు గారి ఆధ్వర్యంలో తెనాలి పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలోకి జాయిన్ అయ్యారు. పీ.ఏ.సీ.చైర్మెన్ నాదెండ్ల మనోహర్ వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. వీరికి రానున్న 2024 ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్ళాలో అని దశ నిర్దేశం చేశారు. పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న పోరాటంలో మీరందరూ సహకరించాలని రానున్న రోజుల్లో ఏలూరు నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రెడ్డి అప్పల నాయుడు సూచించారు. రాబోయే రోజుల్లో జనసేన జెండా ఎగురవేయడం కోసం కావలసిన ప్రణాలికను రచించడం కోసం వ్యూహాత్మకంగా ఈరోజున ఉన్న అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే దిశగా మనమందరం కృషి చేయాలని కోరారు. జాయిన్ అయిన వారిలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఫర్ సోషల్ జస్టిస్ కంభంపాటి రామ్మోహన్ రావు, రిటైర్డ్ ఎంప్లయ్ దొడ్డిపట్ల పుల్లారావు, రిటైర్డ్ బి.ఎస్.ఎన్.ఎల్ ఎంప్లయ్ మరియు వెల్ ఆఫ్ కైండ్ నెస్ సొసైటీ ఫౌండర్ అధ్యక్షులు పొనుగంటి వెంకట రమణ, రిటైర్డ్ ఎస్.ఐ సయాన దాశరథి, రిటైర్డ్ ఎం.ఆర్.ఓ కమ్ముల చంద్రశేఖర్, రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కీ చెందిన వెన్నవల్లి రామచంద్రరావు, బిజినెస్ మాన్ తట్టా గంగాధర్, కర్రె రామాంజనేయులు, మద్దుల రమణ కుమార్, పదార్థి వినయ్, యర్రంశెట్టి భవానీ, సీర్ల పార్థసారథి, మోతేపల్లి ఉమామహేశ్వరరావు, లక్ష్మణ్ కుమార్, గ్రంధి బంథారి, రిటైర్డ్ మున్సిపల్ ఎంప్లయ్ రాజనాల బహుదుర్, సాఫ్ట్వేర్ ఎన్ ఆర్ ఐ రేపూరి భరత్, ఆర్.టి.ఓ. ఏజెంట్ కంచదా విజయ్, సోషల్ వర్కర్ యర్రంశెట్టి నాగమణి, లాయర్ పదార్థి రామచంద్రరావు తదితరులు పార్టీలో చేరారు. అనంతరం రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్నివర్గాలకు నమ్మకద్రోహం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సాగనంపడానికి రాష్ట్ర ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో డిపాజిట్లు సైతం దక్కకుండా వైసిపిని ఓడిస్తేనే భవిష్యత్తులో ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు కూడా ఎవ్వరూ సాహసించరని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడానికి జగన్ రెడ్డి మరోసారి కుట్రలు పన్నుతున్నారని ఐతే ఈసారి మోసపోవడానికి జనం సిద్ధంగా లేరనే విషయాన్ని గుర్తించాలని స్పష్టంగా తెలియజేశారు. ఏలూరులో జనసేన పార్టీ తరపున అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ గోదావరి జిల్లా ఎన్నికల నిర్వహణ కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నాయకులు జక్కాలక్ష్మిమోహన్ రావు, వీరంకి పండు, సరిది రాజేష్, దోసపర్తి రాజు, కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, అల్లు చరణ్, జనసేన రవి, పైడి లక్ష్మణరావు, బోండా రాము నాయుడు, నూకల సాయి ప్రసాద్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

## యల్లటూరు శ్రీనివాస రాజుని మర్యాద పూర్వకంగా కలిసిన అతికారి కృష్ణ



శతఘ్ని న్యూస్: రాజంపేట: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజుని జనసేన నాయకులు అతికారి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా స్వాగతించి శాలువాతో సత్కరించిన యల్లటూరు శ్రీనివాస రాజు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర, నాసర్ఖాన్, గురివిగారి వాసు, అబ్బిగారి గోపాల్, కె.ఆర్, రాజేష్ వర్మ మరియు అతికారి వెంకటయ్య, తెలుగుదేశం నాయకులు మాజీ కౌన్సిలర్ గుగ్గిళ్ల చంద్రమౌళి, అదృష్టదీపుడు, కంబయ్యగారి నరసింహ, పలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కపిలేశ్వరపురం గ్రామంలో పల్లెబాట



శతఘ్ని న్యూస్: కృష్ణా జిల్లా, పామర్రు నియోజకవర్గం, పమిడిముక్కల మండలం, కపిలేశ్వరపురం గ్రామంలో మంగళవారం పల్లెబాట కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ ఇంచార్జి వర్ల కుమార్ రాజాతో కలిసి జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పచ్చిగళ్ళ సుధీర్ బాబు, జనసైనికులు కలపాల కళ్యాణ్, పైడిపాముల శంకు, ఖదీర్, ఉదయ్ కిరణ్ పాల్గొనడం జరిగింది.

## ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో సమస్యలపై గళమెత్తిన సుంకెట మహేష్ బాబు




శతఘ్ని న్యూస్: ముధోల్: భైంసా పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ప్రజా వేదిక లో హాజరైన జిల్లా పిడి విజయ లక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షులు రజాక్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ లో భాగంగా ఉపాధి పనిలో ఆడిట్ నిర్వహించారు. ప్రజా వేదికలో పలు సమస్యలపై మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్ బాలిక పేరిట జాబ్ కార్డ్ ఇవ్వడం, ఊళ్ళో లేక పోయినా, పని చేయక పోయిన రిజిష్టర్ లో పేర్లు నమోదు చేసుకోవడం, వికలాంగులకు పని కల్పించకపోవడం, కూలి డబ్బులు తక్కువగా ఇవ్వడం, తదితర అంశాలపై నిలదీయడం జరిగింది.అదేవిధంగా ఉపాధి హామీ పనిలో కూలీలకు గడ్డ పార, తట్ట, పని ముట్లు, గత కొన్ని సంవత్సరాలుగా ఇవ్వడం లేదు. అసలే ఎండ కాలం పని చోట్ల టెంట్, మంచి నీళ్ళ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా నాయకులు రాజు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉచిత మంచినీటి సౌకర్యం



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గం: పుల్లలచెరువు మండలంలో ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి ప్రభుత్వం వారు మంచినీటి ట్యాంకర్లు నిలుపుదల చేసిన విషయం అందరికీ తెలిసినదే. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం ఇన్చార్జి డా. గౌతంరాజు సారధ్యంలో జనసేన మండల మాజీ మండల కన్వీనర్ పసుపులేటి వెంకటేశ్వరరావు (స్టూడియో బుజ్జి), తోట కాశీరామ్, దాసి వెంకటేశ్వరరావు(ఆర్మీ బుజ్జి) పలువురు జనసేన నాయకులు కార్యకర్తల కలయికలతో పుల్లల చెరువులోని ప్రజలకు ట్యాంకర్ల ద్వారా ఉచిత మంచినీటిని సరఫరా చేస్తున్నారు. అధికారంలో ఉన్న వైఎస్ఆర్ పార్టీ నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తూ ప్రజలకు మంచినీటి సరఫరా చేయాల్సింది పోయి ట్యాంకర్లను నిలిపివేయాలని ఆదేశించిన ప్రభుత్వ తీరును ప్రజలు తప్పుపడుతున్నారు. ఇప్పటిదాకా అధికారంలో లేని జనసేన పార్టీ ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయటాన్ని ప్రజలు హర్షిస్తున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా జనసేన నాయకులు, జనసైనికులు నిరంతరం ఎలాంటి పోరాటం చేయటానికి అయిన ముందు ఉంటారని మరోసారి రుజువైందని ప్రజలు కొనియాడుతున్నారు. రాబోవు రోజుల్లో జనసేన పార్టీకి అధికారం కట్టబెడితే ప్రజలకు మరింత మేలు కలుగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
SRI TV

బుధవారం, 21 జనవరి 2024

# స్థానిక సమస్యలు, కూటమి విజయమే లక్ష్యంగా ఇంటింటికి పవనన్న ప్రజాబాట: బొర్రా



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి: ప్రజలకు చేరువ అవటమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యమని అందుకే ప్రజాబాట కార్యక్రమాన్ని రూపొందించారని జనసేన సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. మంగళవారం నకరికల్లు మండలంలోని కుంకలగుంటలో పవనన్న ప్రజాపాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ.. జనసేన పార్టీ నిధి కోసం 10 కోట్ల రూపాయలు విరాళంగా ప్రకటించిన జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ గారిని కొనియాడారు. ఈ సందర్భంగా బొర్రా కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. మన కూటమి అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పించే బాధ్యత అధినేత పవన్ కళ్యాణ్ గారు తీసుకుంటారు అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారని తెలిపారు బొర్రా. మన కూటమి అధికారంలోకి వస్తోందని స్పష్టం చేసిన ఆయన, క్షేత్రస్థాయి నుంచి మన బలాన్ని సద్వినియోగపరుకొంటూ కూటమిని గెలుపు దిశగా తీసుకెళ్లేందుకు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. సమిష్టిగా గెలుపు కోసమే నా వ్యూహం, అడుగులు ఉంటున్నాయని తెలిపారు. జనసేన కోసం తపించి పని చేసిన ప్రతీ ఒక్కరికీ సముచిత గౌరవం కల్పించే బాధ్యత అధినేత పవన్ కళ్యాణ్ గారు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో కావచ్చు.. పీఏసీఎస్‌ల్లో, ఇతర కీలక నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానాలు మనకు దక్కుతాయి.. తద్వారా అందరినీ బలోపేతం చేసి ముందుకు వెళ్దామని పిలుపునిచ్చారు. మూడింట ఒక వంతు పదవులు దక్కించుకుందాం అన్నారు. ఏపీకి సుస్థిర పాలన అవసరమని, అప్పుడే అభివృద్ధి సాధ్యమని, అలాంటి సుస్థిర పాలన మన కూటమి అందించగలదని ఆర్థిక నిపుణులు, పారిశ్రామికవేత్తలు స్పష్టంగా చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట సాంబశివరావు, సత్తెనపల్లి కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, కమిటీ సభ్యులు కేశవ, నకరికల్లు మండల అధ్యక్షురాలు లక్ష్మీ శ్రీనివాస్, సత్తెనపల్లి మండల అధ్యక్షులు నాదెండ్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు షేక్ రఫీ, అంచుల వారి పాలెం మాజీ సర్పంచ్ ఉదయ్ భాస్కర్, ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు నాగభూషణం, దార్ల శ్రీను, కడియం అంకమ్మరావు, పుష్ప నామాల, శిరీష అమ్మిసెట్టి, మండల నాయకులు, గ్రామ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న దాసరి రాజు



శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం, కవిటి మండలం, నెలవంక పంచాయతీ, కొమ్ము పుట్టుగ గ్రామంలో గుంతలుగా ఏర్పడిన రోడ్డు వల్ల గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఇచ్ఛాపురం జనసేన ఇంఛార్జి దాసరి రాజు ఈ నెల 2 వ తేదీన అక్కడికి వెళ్లి పరిశీలించి గుంతలుగా గల రోడ్డు తాత్కాలిక మరమ్మత్తు కోసం కంకర లోడ్లు వేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది. అన్నమాట ప్రకారం మంగళవారం దాసరి రాజు ఆధ్వర్యంలో జనసైనికుల సహకారంతో గ్రామ పెద్దల సమక్షంలో కంకర వేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు అన్నమాట నిలుపుకున్నారు అని దాసరి రాజుని గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి రాజు మాట్లాడుతూ రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో అందరికీ పూర్తి స్థాయిలో అంతా మంచే జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మధు, శ్యామ్, ధనుంజయం, వైకుంఠ రావు, భాస్కర్, రఘు, నాగరాజు, మహేశ్, సాయి, హేమంత్ మరియు గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## అచ్చప గ్రామంలో పర్యటించిన కూరంగి నాగేశ్వరరావు

శతఘ్ని న్యూస్: పాలకొండ నియోజకవర్గం, సీతంపేట మండలం అచ్చప గ్రామంలో పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కూరంగి నాగేశ్వరరావు (ఎస్.బి.ఐ రిటైర్డ్ మేనేజర్) మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న మహిళలను ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రజలు జనసేన నాయకులు కూరంగి నాగేశ్వరరావుతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా జగన్ వైసిపి పాలనలో మోసపోయామని, ఈ ప్రభుత్వ ఐదేళ్లలో ఏ న్యాయం మాకు చేయలేదని వాపోయారు. గిరిజనులతో కోరంగి నాగేశ్వరరావు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎప్పుడు గిరిజనుల యొక్క హక్కుల మీద పోరాడే వ్యక్తి అని, గిరిజనులకు ఏం కావాలో అన్ని విధాల ఆయన అధ్యయనం చేశారని, జనసేన ప్రభుత్వం వచ్చాక అన్ని విధాల క్షేత్రస్థాయి లో సమస్యలను పరిష్కరించే దిశగా పవన్ కళ్యాణ్ గారు చర్యలు తీసుకుంటారని గిరిజన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతంపేట మండల అధ్యక్షులు మండంగి విశ్వనాథం, దుర్గారావు, పాలకొండ మండల జనసేన నాయకులు దొంపాక సాయి కుమార్ పాల్గొన్నారు.



## జనసేన ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా త్రాగునీటి సరఫరా



శతఘ్ని న్యూస్: రాజోలు: జనసేన పార్టీ వీరమహిళ మేడిచర్ల సత్య సోదరుడు పెదపట్నంలంక గ్రామానికు చెందిన యేడిద సాయిఆదిత్య శ్రీమతి యేడిద లక్ష్మీ దంపతుల కుమార్తె యేడిద సాన్విక శ్రీ పుట్టినరోజు సందర్భంగా వారు అందించిన ధనసహాయంతో ట్రాక్టర్ డీజిల్ మరియు డ్రైవర్ జీతంతో మంగళవారం అంతర్వేది తీర్థంలో అన్నదానసత్రంలకు జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా చేయటం జరిగింది.

## ఈనాడు కార్యాలయంపై వైకాపా మూకల దాడిని ఖండిస్తున్నాం



శతఘ్ని న్యూస్: గుంటూరు: వైకాపా శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు కర్నూలులోని ఈనాడు కార్యాలయంపై రాళ్లతో దాడులు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి తెలిపారు. తమ అవినీతిపై, అరాచకాలపై వ్యతిరేక వార్తలు రాస్తున్నారన్న ఆక్రోశంతో మీడియాపై దాడులకు తెగపడటం వైసీపీ మూకలకు పరిపాటిగా మారిందని మండిపడ్డారు. వైసీపీ పాలనపై రాస్తున్న వాస్తవాలను జీర్ణించుకోలేక దాడులు చేయటం సిగ్గుచేటన్నారు. చొక్కాలు మడతపెట్టే సమయం ఆసన్నమైందంటూ సాక్ష్యాత్తూ ముఖ్యమంత్రే రెచ్చగొట్టటం దుర్మార్గమన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం లాంటి మీడియాపై జరుగుతున్న దాడుల్ని ఖండించాల్సిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై ఉందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వైసీపీ మూకలు మరిన్ని దాడులు చేసే అవకాశం ఉన్నందున పోలీసు వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలని ఆళ్ళ హరి కోరారు.

## బెంతు ఒరియాల నిరాహార దీక్ష 55వ రోజు



శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం: కవిటి మండలంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష 55వ రోజుకి చేరుకున్నది. మంగళవారం రిలే నిరాహార దీక్షలో బెంతో ఒరియా కమ్యూనిటీ నుండి సూది పుట్టుక గ్రామ యువత, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. తమ కులానికి కులధ్రువీకరణ పునరుద్ధరణ గుర్తింపు పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో పాల్గొన్న వారు కేశవ దలై, కృష్ణ బిసై, బొనమలి దలై, కోమొలోచన్ దలై, దొంబురు దొలై, జయసేన్ బిసై, ప్రేమ్ సాయి దొలై, సర్తో దొలై, సొంకొర్ దొలై, మొల్లి, దిలై, తులసి దొలై, అనిల్ సహు, బినాయికో దొలై, కొనొక దొలై, పుల్లో బిసై, హర దొలై, బురింది దొలై, వేదవర్ బిసై, ఘనశ్యామ్ పాల్గొన్నారు. గౌరవనీయ పుర్ణో సంఘీభావం తెలిపారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 21 జనవరి 2024






## శ్రీకృష్ణపట్నంలో జనం కోసం జనసేన మహాపాదయాత్ర రెండవ రోజు

**శ్రీకృష్ణపట్నం గ్రామంలో రెండవ రోజు ఉధృతంగా కొనసాగుతున్న జనం కోసం జనసేన మహాపాదయాత్ర**

**భారీగా తరలివచ్చిన జనసేన తెలుగుదేశం పార్టీ శ్రేణులు**

**పాదయాత్రలో బత్తుల కుటుంబానికి బ్రహ్మరధం పట్టిన ప్రజానీకం**

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, శ్రీకృష్ణపట్నం గ్రామంలో జనం కోసం జనసేన మహాపాదయాత్ర రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ యువజన నాయకులు తోట పవన్ కుమార్, వీరమహిళా సాధికార కమిటీ కో ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల ప్రత్యూష దేవి, వందనాంబిక ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల కష్టాలు తెలుసుకుంటూ రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి బత్తుల బలరామకృష్ణ గారిని గెలిపించి నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేద్దాం అని తెలియజేస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, బ్యాడ్జ్ అందజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనశ్రేణులు, వీరమహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి భక్తులకు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన బొమ్మిడి నాయకర్

శతఘ్ని న్యూస్: నరసాపురం పంటు రేవు వద్ద అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం ముగించుకుని తిరిగి వచ్చే భక్తులకు పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లను నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి సత్యనారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, మాధంశెట్టి కోటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపీకృష్ణ, నిప్పులేటి తారకరామారావు, బొమ్మిడి కృష్ణమూర్తి, గంటా కృష్ణ, దివి సత్యన్, అందే దొరబాబు, పులపర్తి సూర్యనారాయణ, గణేశ్న శ్రీరామ్ పోలిశెట్టి సాంబ, తోట అరుణ, వలవల సావిత్రి, కూనపరెడ్డి రామకృష్ణ, లక్కు బాబీ, మాధంశెట్టి సుబ్బరాజు, వలవల రవీంద్రనాథ్ ఠాగూర్, మాధం వాసు, గ్రంధి నాని, యాతం మహేష్, గాది ఆదిబాబు, కొణిదెల శ్రీను, కొప్పాడి కనకరాజు, కర్నేని లక్ష్మీ నారాయణ, పిల్లా శ్రీహరి, కొల్లాటి ఆదినారాయణ, ఓలేటి దేవి మరియు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.






## ప్రజలమీద దండయాత్రకి వై.సి.పి సిద్ధము

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: జనసేన పార్టీ కార్యాలయంలో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆధ్వర్యంలో మంగళవారం పత్రికావిలేఖరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముత్తా శశిధర్ మాట్లాడుతూ గత 20 రోజులుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభలు నిర్వహిస్తూ సిద్ధం సిద్ధం అని అరచి గీ పెడుతున్నారనీ రాష్ట్రం మొత్తం పోస్టర్లతో నింపేస్తున్నారన్నారు. దానికి అనుగుణంగా కాకినాడ సిటిలో కూడా సిద్ధం పోస్టర్లతో నింపేస్తూ వారియొక్క ధనబలాన్ని చూపిస్తున్నారన్నారు. నిన్న కూడా ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి వ్యక్తి గతంగా ఏపూజలు చేసుకున్నా అది వారి మతానికి సంబంధించిన వారి వ్యక్తిగత విషయమని దానిగురించి గొప్పగా చెప్పుకున్నా తక్కువగా చెప్పుకున్నా మేము పట్టించుకోమనీ కానీ ఆయన దానిద్వారా మరికొంతమందిని, కొన్ని సామాజికవర్గాలని దూషించడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇది సిద్ధం కార్యక్రమానికి కొనసాగింపుగా తాము భావిస్తున్నామన్నారు. వాళ్ళు భీంలీ సభ, దెందులూరు సభ నిన్న రాప్తాడు సభలు నిర్వహించి ఆయన చాలా గొప్పలు చెపుతుంటే, నిన్న వారి సోషల్ మీడియా పోస్టులలో ఒక చిత్రమైన పదాలని వాడారనీ అదేమిటంటే భీంలీలో భయపెట్టాం, దెందులూరులో దడపుట్టించాం, అనంతపూర్లో అల్లాడిస్తాం అని, ఇది కాకినాడనుంచీ జనసైనికునిమీద వాళ్ళు పెట్టిన పోస్టర్ అని, దీనినిబట్టి ఈ వై.సి.పి వాళ్ళ దృష్టిలో సిద్ధం అంటే ప్రజలమీద దండయాత్రకి సిద్ధము అని అర్ధమవుతోందన్నారు. ప్రజల యొక్క మాన, ప్రాణ ఆస్థులని దౌర్జన్యంగా భంగపరుస్తాము దానికి మేము సిద్ధం అని చెపుతున్నారన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా కాకినాడలో చూస్తే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తాను ఎం.ఎల్.ఏ అయ్యాకా మొదటిసంవత్సరమే మహిళలముందు తన అహంకారాన్ని ఒక పబ్లిక్ మీటింగులో వ్యక్తిగత ధూషణకు తీసుకెళ్ళారనీ అది అలా కంటిన్యూ చేసుకుపోతున్నారనీ రాష్ట్రంలో అక్కడ కొడాలి నానీ, రోజా గారు ఎవరికివాళ్ళు వ్యక్తిగత ధూషణలని పరాకాష్టకి తీసుకెళ్ళిపోయారనీ కాకినాడలో కూడా వారుతీసుకెళ్ళుతున్న తీరుని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాజకీయాల్లో సైద్ధాంతిక విమర్శలు తప్ప వ్యక్తిగత ధూషణలు ఉండకూడదన్నారు. వారుచేసే తప్పులని ప్రతిపక్షంగా విమర్శిస్తామనీ అదిలేకుండా కాకినాడలో చేసారన్నారు. వై.సి.పి వాళ్ళు సిద్ధం అంటున్న దానికి ప్రతిస్పందనగా తాము గత 15 రోజులుగా మేము సిద్ధం అనే కార్యక్రమాన్ని చేస్తున్నామనీ అది అందరికీ తెలుసనీ పత్రికా విలేఖరుల సమక్షంలో మరియు ప్రజల మధ్యలో చెపుతున్నాము ప్రతిచోటా వై.సి.పి వాళ్ళ దౌర్జన్యాలని, వాళ్ళ అహంకార చర్యలని ప్రశ్నిస్తూ జనసైనికులు వాటిపై పోరాడుతామని చెపుతున్నామన్నారు. జనసేన పార్టీగా ఏవ్యక్తి యొక్క వ్యక్తిత్వాన్ని కానీ, మతాన్ని కానీ, సామాజిక వర్గాన్ని కానీ గౌరవించని వాళ్ళని మేము ఖండిస్తామనీ, మాజీ ఉపరాష్ట్రపతి గారు వెంకయ్య నాయుడుగారు ఒకటే చెపుతున్నారనీ బూతులు మాట్లాడుతున్న ప్రజాప్రతినిధుల సంగతి ప్రజలు బూత్ లలోకి వెళ్ళి చెప్పాలని అన్నారనీ, ఈమాటని కాకినాడ ప్రజలు అందరూ రానున్న రోజుల్లో బూతులకి ముగింపు పలుకుతారనీ మాన మర్యాదలని గౌరవించుకునే వారిని జనసేన పార్టీని గెలిపించుకుంటారన్నారు. మళ్ళీ మళ్ళీ చెపుతున్నాం ఈ అరవై రోజులలో మీరు రాజకీయ ఉపన్యాసాలు ఇవ్వండి తప్పులేదు, వ్యక్తిగత ధూషణలు ఆపండి ఎవరెవరు ఎంత తిన్నారో ప్రజలు అంతా చూస్తున్నారనీ సమకాలీన రాజకీయ నాయకుడిగా తాను హితవు పలుకుతున్నానన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమ్యుక్త కార్యదర్శి బడే క్రిష్ణ, సిటి ఉపాధ్యక్షులు అడబాల సత్యన్నారాయణ, ఓలేటి రాము, సిటి కార్యదర్శి వాడ్రేవు లోవరాజు, సుమంత్, ఆర్గనైజింగ్ శెక్రటరీ మద్దు విజయ్ కుమార్, కె. ఆదినారాయణ, దాసరి సత్తిరాజు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు ఆదేశాలతో ఆగిన ఆక్రమణలు

శతఘ్ని న్యూస్: రామభద్రపురం మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ కు ఎదురుగా, మెయిన్ హైవేకు ఆనుకుని ఉన్న 10 కోట్లు విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి వ్యాపార వాణిజ్యాలకు వాడుకునేందుకు చూస్తున్న వైసీపీ నాయకుల చర్యలకు హైకోర్టు అడ్డుకట్ట వేసింది. ఈ స్థలంపై ఇది వరకు ప్రజా సంఘాలు, వామ పక్షాలు మరియు జనసేన పార్టీ ఎన్నో పోరాటాలు చేసినా అక్రమార్కులు జిల్లా వైసీపీ నాయకుల అండ దండలతో వారి పనులు ఆపలేదు. జనసేన పార్టీ బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జి గిరడ అప్పలస్వామి, జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యులు పడాల అరుణ, జనసేన నాయకులు మహంతి ధనుంజయ, రామభద్రపురం మండలం అధ్యక్షులు భవిరెడ్డి మహేష్ ఆధ్వర్యంలో హైకోర్టు ఆదేశాలు మేరకు అక్రమ కట్టడాలను స్థానిక ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు, మరియు పోలీస్ సిబ్బంది తో మాట్లాడి నిలిపివేశారు.